మనం
తూర్పు గోదావరి
శనివారం | 29 | డిశంబర్ | 2018 | పేజీలు : 8

# నైపుణ్య విద్యతోనే ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు



## -ఎపిపిఎస్‌సి ఛైర్మన్ ఉదయభాస్కర్

**కాకినాడ,డిసెంబరు28( మనం న్యూస్):** నైపుణ్య విద్యతోనే ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగఅవకాశాలుమెండుగాఉంటాయని ఎపిపిఎస్‌సి ఛైర్మన్ ఉదయభాస్కర్ అన్నారు. జవహర్‌లాల్‌నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం కాకినాడ (జెఎన్‌టియుకె) ఆవిర్భవించి 10సంవత్సరాలుపూర్తిచేసుకున్న సందర్భంగా జెఎన్‌టియుకె ప్రాంగణంలో శుక్రవారం ఉదయం అలూమిని ఆడిటోరియం నందు దశాబ్ది ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిగతా2లో...

# నైపుణ్య విద్యతోనే ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

**(మొదటి పేజీ తరువాయి)**

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్‌కమీషన్‌ఛైర్మన్‌ప్రొ.పి.ఉదయభాస్కర్ విచ్చేశారు. కార్యక్రమానికి ఉపకులపతి ప్రొ.ఎం.రామలింగరాజు అధ్యక్షత వహించగాగౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ.ఐ.శాంతిప్రభ, రిజిస్ట్రార్ ప్రొ.వి.వి.సుబ్బారావు, ఓఎస్‌డి ప్రొ.వి.రవీంద్రనాథ్‌లు వేదికనలంకరించారు.దశాబ్దిఉత్సవవేడుకలనుఅతిథులుజ్యోతిప్రజ్వలనతోప్రారంభించారు .ఈ నేపథ్యంలో ముఖ్యఅతిథి ప్రొ.పి.ఉదయభాస్కర్ మాట్లాడుతూ తాను చదువుకుని ఉద్యోగంచేసిన యూనివర్శిటీ వేడుకలకు ముఖ్య అతిథిగా రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇంజనీరింగ్ విద్యలో నాణ్యతను పెంచేందుకు, నైపుణ్యాల శిక్షణపై గురి పెట్టాలన్నారు. ప్రస్తుత పరిస్థితులలో మాతృ భాషను నిర్లక్ష్యం చేస్తున్నారని, అందువలనే పోటీ పరీక్షలైన గ్రూప్1లో తెలుగును తప్పనిసరి చేయడం జరిగిందన్నారు. వ్యవస్థలో మార్పు తీసుకురాగలిగితే నాణ్యమైన విద్యను అందించడం సాధ్యమవుతుందన్నారు. సుమారు 85శాతం విద్యార్థులు పరిశ్రమలకు అనుగుణంగా పనిచేసే నైపుణ్యం లేదని, దీన్ని అధిగమించేందుకు అధ్యాపకుల తోడ్పాటుతో పలు సంస్కరణలు చేపట్టాలన్నారు. కొత్తగా ఏర్పాటైన రాష్ట్రం వలన ఎన్నో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని, విశ్వవిద్యాలయాలు అభివృద్ధి చెందితే సమాజానికి ఉన్నతమైన లక్ష్యాలతో కూడిన విద్యార్థులను సమాజాన్ని అందించవచ్చునన్నారు.

పిజి విద్యలో పరిశోధనలకు, అండర్ గ్రాడ్యు యేట్‌లో నైపుణ్యాభివృద్ధి పెంపొందించేలా పాఠ్య ప్రణాళిక రూపొందించా లన్నారు. విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేస్తూనే సమాంతరంగా అనుబంధ కళాశాలలను అభివృద్ధి పరిచేందుకు పాటుపడాలన్నారు. ఎక్కువగా అధ్యాపక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి ప్రాపంచిక సవాళ్లను ఎదుర్కొనేలా విద్యార్థులను తయారుచేసేలా వీరికి శిక్షణనివ్వాల న్నారు. ప్రస్తుతం విద్యార్థులు అధ్యాపకుల ద్వారా కాకుండా అంతర్జాలం ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకుంటున్నారన్నారు. రానున్న పది సంవత్సరాలలో ఉద్యోగాలు పొందేలా కాకుండా వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దేందుకు శిక్షణనివ్వాలన్నారు. ఉపకులపతి ప్రొ.ఎం.రామలింగరాజుమాట్లాడుతూఇదేవిశ్వవిద్యాలయంలోవిద్యార్థిగా, అధ్యాపకునిగా, డైరెక్టర్‌గా,ఉపకులపతిగాసేవలందించడంతనఅదృష్టమన్నారు.మొట్టమొదటి ఉపకులపతి ప్రొ.అల్లం అప్పారావు హయాంలో యుజిసి నుంచి 12బి స్టేటస్‌ను తీసుకురాగా, రెండవ ఉపకులపతి ప్రొ.జి.తులసీరాందాస్ హయాంలో జెఎన్‌టియు విజయనగరం కళాశాల ఏర్పాటు, జెఎన్‌టియుకెలో మౌలిక సదుపాయాలు, భవనాల నిర్మాణాలపై దృష్టి సారించగా, మూడవ ఉపకులపతి ప్రొ.విఎస్ఎస్.కుమార్ హయాంలో జెఎన్‌టియు నరసారావుపేట కళాశాల ఏర్పాటు, ఇంక్యుబేషన్, రీసెర్చ్ ఇన్నోవేషన్ సెంటర్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను అభివృద్ధిపరిచారన్నారు. ప్రస్తుతం తాను పరిసరాల పచ్చదనం, స్మార్ట్ క్యాంపస్, రీసెర్చ్ కల్చర్, స్టార్టప్స్, ఇంక్యుబేషన్, పారదర్శక పరిపాలన,అనుబంధకళాశాలల్లోమౌలికసదుపాయాల పెంపు మరియు రీసెర్చ్ సెంటర్లను నెలకొల్పేలాకృషిచేస్తానన్నారు.రిజిస్ట్రార్‌ప్రొ.వి.వి.సుబ్బారావు మాట్లాడుతూ జెఎన్‌టియుకె విద్యార్థులు ఎందరో ఉన్నతమైన స్థానాలలో ఉంటూ దేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేశారన్నారు. ప్రస్తుతంపలు విదేశీ విశ్వవిద్యాలయాలతో అనుసంధానమవుతూ నూతన కోర్సులను ప్రారంభిస్తున్నామని, ఆర్థిక లావాదేవీలన్నీ ఆన్‌లైన్‌లోనే నిర్వహిస్తున్నామని, యూనివర్శిటీలోని అన్ని విభాగాలలో కాగిత రహిత ప్రక్రియలను అనుసరిస్తున్నామన్నారు. అలాగే గ్లోబల్ మార్కెటింగ్‌కు అనుగుణంగా ఆర్19 పాఠ్య ప్రణాళికను త్వరలో రూపొందించడం జరుగుతుందని, 90శాతం విద్యార్థులు ఆన్ క్యాంపస్‌లో ప్లేస్‌మెంట్స్ దక్కించుకున్నారన్నారు. ఈ సందర్భంగా జెఎన్‌టియుకె విజయాలతో కూడిన సంచికను సిడి రూపంలో ముఖ్యఅతిథిగా విడుదల చేశారు. ముఖ్యఅతిథిని మరియు మాజీ ఉపకులపతులను, విద్యావేత్తలను, రిటైర్డ్ ఉద్యోగులను శాలువా, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. టెక్నో ఫెయిర్‌లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రాజెక్టులను ముఖ్యఅతిథి సందర్శించి అభినందించారు. మధ్యాహ్నం జరిగిన ప్లీనరీ సెషన్స్‌లో మాజీ ఉపకులపతులు, విద్యావేత్తలు, ఐఐటి, ఎన్ఐటి మాజీ ప్రొఫెసర్‌ల, నిపుణులు పాల్గొని అవుట్ కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ విధివిధానాలపై సుదీర్ఘంగా చర్చించి తమ అభిప్రాయాలు, సలహాలు, సూచనలు అందించారు. అనంతరం సాయంత్రం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి. పలు అంశాలలో విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.ఈవేడుకలకుమాజీఉపకులపతులుప్రొ.అల్లం అప్పారావు, ప్రొ.విఎస్ఎస్.కుమార్, యూనివర్శిటీ అధికారులు, విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు, పూర్వ విద్యార్థులు, అనుబంధ కళాశాలల యాజమాన్యాలు, ప్రిన్సిపాల్స్, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.